క్లుప్తంగా

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష



ప్రవేశ పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

కవిటి: మండలంలోని రాజపురం ఏపీ మోడల్ స్కూల్‌లో తాజా విద్యా సంవత్సరానికి గానూ 7, 8, 9 తరగతుల్లో మిగుల సీట్ల భర్తీకి నిర్వహించిన ప్రవేశపరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ప్రిన్సిపాల్ మాడెం ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిపిన పరీక్షకు 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష పేపర్ల మూల్యాంకనం వెంటనే చేసి ఎంపికైన అభ్యర్థులను రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాప్తికి జాబితా ప్రకారం ప్రకటించనున్నట్లు తెలిపారు.

రక్తదానంతో ప్రాణదానం



వరకలో రక్తదానం చేస్తున్న యువత

కవిటి: రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చని స్త్రీ వైద్య నిపుణుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ తుంగాన వెంకటేశం అన్నారు. మండలంలోని వరక సచివాలయంలో రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరంలో 45 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. వారికి రక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లండ ధర్మరాజు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యం



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రాజశేఖరరెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి పల్లెలో తాగునీటికి అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతోందని సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం తేలుకుంచిలో ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొంతాల బాలరాజు, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

బీజామృతంతో ఉత్తమ ఫలితాలు



బీజామృతం తయారీని వివరిస్తున్న పీఆర్‌పీ తులసయ్య

ఇచ్ఛాపురం రూరల్: విత్తన శుద్ధికి బీజామృతం ద్రావణం ఉత్తమ ఫలితాలను అందిస్తుందని పీఆర్‌పీ జాడు తులసయ్య అన్నారు. మండలంలోని పాయితారిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రైతులకు బీజామృతం ద్రావణం తయారీ విధానం, ఉపయోగాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలను పంటలో విత్తే ముందు విత్తనానికి ఏ ఇతర శిలీంద్రాలు, పురుగులు ఆశించకుండా, ఆరోగ్యంగా మొలకెత్తడానికి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు, ఐసీఆర్‌పీ కుమారి, మోహిని తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం

కంచిలి: అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని అంపురం పంచాయతీ పరిధి ఎస్.ఎం.పురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.3 లక్షలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్ది మోహిని, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, నేతలు దుర్గాసి ధర్మారావు, మద్ది ఆదినారాయణ, ఆనంద్, అప్పారావు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ దర్యాప్తు

కోటబొమ్మాళి: మండలంలోని తిలారు ఎస్సీ కాలనీలో ఎస్పీ జీఆర్ రాధిక ఆదేశాల మేరకు శ్రీకాకుళం డీఎస్పీ వాసుదేవరావు అట్రాసిటీ కేసుపై బుధవారం దర్యాప్తు చేపట్టారు. గ్రామానికి చెందిన పంగ భారతి, జమ్మాన భారతిల మధ్య ఒక ఇంటిస్థలం విషయంలో ఇటీవల వివాదం జరిగింది. ఈ గొడవలో జమ్మాన భారతితో సహా మరికొంతమంది తనను కులం పేరుతో దూషించారని, తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని పంగ భారతి ఇటీవల ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

● మర్యాదపూర్వక భేటీ





అమ్మఒడి నాలుగో ఏడాది నిధులు విడుదల చేయడానికి మన్యం జిల్లా కురుపాం విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టెక్కలి నియోజకవర్గానికి చెందిన నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడంపై దువ్వాడ వాణి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెతో పాటు కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు, కిల్లి రామ్మోహన్‌రావు ఉన్నారు. అలాగే ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సీఎంను కలిశారు. – టెక్కలి/శ్రీకాకుళం(పీఎన్ కాలనీ)

ప్రజల చెంతకే.. ప్రభుత్వ పథకాలు

● జోరుగా 'జగనన్న సురక్ష



ఇచ్ఛాపురం: జగనన్న సురక్ష సర్వేను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

కంచిలి: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొల్లూరు, జాడుపూడి పంచాయతీ పరిధి గొల్లపుట్టుగ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరును ఎంపీడీవో శ్రీనివాసరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, జేసీఎస్ కన్వీనర్ కె.సురేష్, పలికల జయరాం, పైల లక్ష్మీనారాయణ, సచివాలయ సెక్రటరీలు ఈశ్వరరావు, జ్యోతి తదితరులు ఉన్నారు.

ఇచ్ఛాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ వలంటీర్‌పై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీలోని పురుషోత్తపురం సచివాలయం పరిధి ఏఎస్‌పేట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, వార్డు కన్వీనర్ సాలిన బాలాజీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నందిగాం: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని జగనన్న సచివాయ కన్వీనర్ల మండల చైర్మన్ జడ్యాడ జయరాం అన్నారు. మండలంలోని పెద్దతామరాపల్లి, బెజ్జిపల్లి సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తమిరె ఫాల్గుణరావు, తమిరె దేవేంద్ర, తమిరె బలరాం, నాగరాజ్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్యక్షతన ఈనెల 30న మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ పాల్గొనాలని కోరారు.



కంచిలి: కొల్లూరులో మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



సోంపేట: మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ శ్రీకృష్ణ

సోంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ అన్నారు. మండలంలోని తాళభద్ర, గొల్లూరు, ఉప్పలాం, సిరిమామిడి సచివాలయాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎంఎల్‌వో సోమేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఉగ్రపల్లి కృష్ణారావు, బైపల్లి కామేశ్వరరావు, బట్టి మాధవరావు, పిన్నింటి ఈశ్వరరావు, పుక్కళ్ల కూర్మారావు, పిన్నింటి రేఖరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి

కవిటి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ సూచించారు. మండలంలోని డి.గొనపపుట్టుగ సచివాలయంలో ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, వలంటీర్లతో అత్యవసర సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, సర్పంచ్ కిరణకుమారి, ఎంపీటీసీ చందాన పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా సురక్ష సర్వే పూర్తి చేయాలి

పలాస: జగనన్న సురక్ష సర్వేను పక్కాగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు సూచించారు. మండలంలోని నీలావతి, మాకన్నపల్లి, కొబ్బరిచెట్లూరు తదితర గ్రామాల్లో బుధవారం సర్వే చేశారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో మాకన్నపల్లి, నీలావతి సర్పంచ్‌లు సైని దేశయ్య, సాౖర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పలాస: కొబ్బరిచెట్లూరులో సర్వే చేస్తున్న అధికారులు



కవిటి: మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

మీ ఆడపడుచును ఆదరించండి



లింగాలవలసలో కేక్‌కట్ చేస్తున్న దువ్వాడ వాణి తదితరులు

● వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, మీ ఆడపడుచుగా ఆదరించాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సొంత గ్రామం లింగాలవలసలో బుధవారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అభిమానంగా ఉన్నారని, ఆయన అభిమానానికి అనుగుణంగా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని కానుకగా అందజేయాలని కోరారు. మీ అందరి ఆడపడుచుగా వెంట నడవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించి లోపాలను సరిదిద్దుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ సంపతిరావు లక్ష్మి, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, వైస్ సర్పంచ్ ఎస్.ఉమాపతి, వైస్ ఎంపీపీ పి.రమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ చుక్క గున్నమ్మ, నాయకులు ఎన్.శంకర్, ఎన్.భీమారావు, పి.మీసకేతనరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, జె.జయరాం, టి.బలరాం, బి.మధు, ఆర్.శ్రీరాములు, బి.ఉదయ్, బి.భుజంగరావు, ఆర్.లక్ష్మీనారాయణ, చంద్రయ్య, బి.రాకేష్, ఆర్.మరళీరెడ్డి, పి.రామకృష్ణ, డి.కామన్న, యోగి, లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో లింగాలవలస గ్రామంలో 32 మంది రైతులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు.

సద్వినియోగం చేసుకోండి



వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

● మంత్రి సీదిరి అప్పలరాజు
● మున్సిపాలిటీలో గడప గడపకూ మన ప్రభుత్వం

కాశీబుగ్గ: ప్రతి సమస్యనూ పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 30వ వార్డులో వార్డు ఇన్‌చార్జి కొవ్వూరు వినోద్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నికల్, ఇతర సమస్యలతో పథకాలు ఏవైనా అందకుండా ఉండిపోతే, అటువంటి సమస్య సురక్ష ద్వారా పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్, కో–ఆప్షన్ సభ్యులు సనపల సింహాచలం, తూముల శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్, గౌరీ త్యాడి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాలాజీనాయక్

నందిగాం: స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయకర్త బాలాజీనాయక్ నందిగాం గురుకులంను సందర్శించారు. అనంతరం రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురుకులంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. తిలక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో మంచినీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను నాడు–నేడు నిధులతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించి అంచనాలను తయారు చేయించారు. మండల పరిషత్ నిధులతో నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దమయంతి, నాయకుడు చిన్న జోగారావు తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన బొరివంక చిన్నారులు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

కవిటి: డిజిటల్ లిటరసీ అవేర్నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా బుధవారం శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో కవిటి మండలం బొరివంక జెడ్పీహెచ్ స్కూల్ పాఠశాల చిన్నారులు సత్తాచాటారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో బొరివంకకు చెందిన శ్రీకర్, ఉదయ్‌లు ద్వితీయస్థానం సాధించారు. వీరికి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ప్రశంసా పత్రాలను అందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన హెచ్ఎం రామకృష్ణ, సిబ్బందికి కలెక్టర్ అభినందించారని ఎంఈవో ధనంజయ మజ్జి తెలిపారు.

'వెట్టి చాకిరీ చేయిస్తే కఠిన చర్యలు'



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, న్యాయవాదులు

కాశీబుగ్గ: చిన్నారులతో వెట్టి చాకిరీ చేయిస్తే కఠిన చర్యలు తప్పవని పలాస బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జీఎంఎస్ అనిల్‌రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలాస మండల న్యాయ సంఘం, పలాస బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బాలలతో పనులు చేయిస్తే జరిమానా, జైలు శిక్ష విధించబడునని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, కార్యదర్శి పిండి వెంకటరావు, సంయుక్త కార్యదర్శి అనిల్‌రాజ్, ట్రెజరర్ రవి, న్యాయవాదులు ఎస్వీ రమణ, కోత రజనీకుమార్, కామేశ్వర పట్నాయక్, దేవరాజు, బోయిన లక్ష్మి, హెచ్ఎం తులసిరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్.శ్రీనివాస్, పీడీ తవిటయ్య, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ అప్పలస్వామి, విజయ్, సంజీవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం మంజూరుకు లేఖ

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని చినవంక పంచాయతీ పరిధిలో ఉన్న గుళ్లలపాడులో సుమారు రూ.12 లక్షలతో అంగన్‌వాడీ శాశ్వత భవనం మంజూరు చేయాలని కోరుతూ జిల్లా ముఖ్య పరిపాలన అధికారికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం లేఖ రాశారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేకపోవడంతో 15 ఏళ్లుగా చిన్నారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఈనెల 26న చినవంకలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పార్టీ నాయకులు బగాది శ్రీకాంత్, దువ్వాడ ఉమామహేశ్వరరావు, బమ్మిడి లక్ష్మణరావులతో పాటు గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా మంత్రి స్పందించి ఇచ్చిన హామీ మేరకు లేఖ పంపించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మాధవరావు

మందస: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మండలంలోని హరిపురంలో ఉన్న మార్పు గ్రంథాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్రతనయ నదీ పరివాహక ప్రాంతం జంతిబంద, వరహాలగెడ్డ, డబారిసింగి, కళింగదళ్ కాలువలకు సంబంధించిన పిల్ల కాలువలకు మరమ్మతులు చేయాలని కోరారు. గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలతో ఉన్న కాలువలను బాగు చేయాలన్నారు. అదేవిధంగా ఆయా సాగునీటి వనరుల సామర్థ్యాన్ని కూడా పెంచాలని, వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని కోరారు. ఆయనతో పాటు ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ నాయకులు మామిడి భీమారావు, జుత్తు వీరాస్వామి ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ



మాధవరావుకు నగదు, పట్టీలు అందిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: కవిటికి చెందిన బడే మాధవరావు బుధవారం బెజ్జిపుట్టుగ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కి సోంపేటలో దిగారు. ఆ సమయంలో తన వెంట తీసుకొచ్చిన రూ.1,40,000 నగదు, 10 తులాల వెండి పట్టీలు మర్చిపోయారు. కండక్టర్ వి.పరసయ్య, బస్సు డ్రైవర్ ఎస్.కె.రావు వీటిని గుర్తించి పలాస డిపోలోని సెక్యూరిటీ విభాగంలో అందజేశారు. తర్వాత వివరాలు ఆరా తీసి మాధవరావును పిలిపించి నగదు, పట్టీలు అందజేశారు. డ్రైవర్, కండక్టర్లను ఆర్‌హెచ్‌సీ గురుగుపల్లి రామ్మోహన్‌రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు, డిపో మేనేజర్ ఆర్.సీతారామనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌లు అభినందించారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రమణ

నందిగాం: దిమిలాడ సచివాలయం పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని డివిజినల్ లెవల్ పంచాయతీ ఆఫీసర్ ఐవీ రమణ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని, చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారీ, వాటి వినియోగాన్ని సచివాలయ కన్వీనర్ నవజీవన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రం నుంచి మరింత సంపద తయారు చేసి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. అలాగే చెత్తను వివిధ రకాలుగా విభజించుకోవడంపై సూచనలు అందజేశా రు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

యువతకు చైతన్యం కల్పించాలి

● సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి



సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: ఓటు నమోదు విషయంలో యువతను చైతన్యం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో టెక్కలి, నందిగాం మండలాల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ, యువకులను ఖచ్చితంగా ఓటరుగా నమోదు చేయాలని, ఈ విషయంలో బీఎల్‌వోలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఒకే కుటుంబంలో మొత్తం ఓటర్లు, ఒకే వీధిలో ఓటర్లంతా ఒకే పోలింగ్ స్టేషన్‌కు వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు విషయంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు ప్రవల్లికప్రియ, పద్మావతి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇచ్ఛాపురం: రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామ ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నా రు. మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డు సచి వాలయంలో 12 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.